## బాధిత కుటుంబానికి పరామర్శ

నార్నూర్,జూలై 24: మండల కేంద్రంలోని జీన్‌గూడకు చెందిన సయ్యద్ అసిఫ్ మంగళవారం మృతి చెందాడు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. తమవంతు ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్ రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాశీం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, మాజీ సర్పంచులు కనక సేవంతప్రభాకర్, రాథోడ్ విష్ణు, మడావి ముక్తారూప్‌దేవ్, నాయకులు అల్లంఖాన్,రాథోడ్ సుభాష్, సుల్తాన్‌ఖాన్, రాథోడ్ శివాజీ, మసూద్ తదితరులున్నారు.

## ఎరువులు అందుబాటులో ఉంచాలి : డీఏవో

నార్నూర్, జూలై24 : రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి పుల్లయ్య డీలర్లకు సూచించారు. బుధవారం గాదిగూడ మండలం లోకారి(కే)లో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల రికార్డులు, నిల్వలను పరిశీలించారు. యూరియాతో పాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు ఆన్‌లైన్ ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జాడి దివ్య, ఏఈవోలు ఉన్నారు.

## బదిలీలను నిలిపివేయాలి

ఎదులాపురం, జూలై 24: రిమ్స్ వైద్యుల స్థాన చలనం నిలిపి వేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ ఒక ప్రకటనలో కోరారు. రిమ్స్ వైద్య కళాశాల లో ఇప్పటికే సరైన వైద్యులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వైద్యులు బదిలీ అయితే పేద, మధ్య తరగతి ప్రజలు మరింత ఇబ్బంది పడుతారని తెలిపారు.

## గుంతలు పూడ్చివేత

నిర్మల్ అర్బన్, జూలై 24 నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, పాత తహసీల్ కార్యాలయాల ఎదుట గుంతలను మున్సిపల్ జేసీబీతో కంకర మొరం వేయించి మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పూడ్చి వేయించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు సిబ్బంది ఉన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

By This deed. I, The Under Signed **MOHAMMAD ISMAIL S/o SANAULLA** R/o.H.No:7-97/2,Bhudhanagar,Indervelly,Mdl: Indervelly,Dist:Adilabad T.S. Have Changed My Name to KHAN ISMAIL KHAN to **MOHAMMAD ISMAIL** For All Future Purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677



రిమ్స్‌లో అన్నదానం చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్ మనీషా


బోథ్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఖానాపూర్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఉట్నూర్ : విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


నిర్మల్ అర్బన్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయలు


భైంసాలో కేక్ కట్ చేస్తున్న డా.కిరణ్ కొమ్రేవార్, నాయకులు

# కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్‌లు కట్ చేసి..పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- పలు చోట్ల అన్నదానాలు, రక్తదానాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు

ఎదులాపురం,జూలై 24: బీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ఆకాంక్షించారు. ఆదిలాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగురామన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అంతకు ముందు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుత్ మనోహర్, రోకండ్ల రమేశ్, అలాల్ అజయ్, సేవ్వ జగదీశ్, సాజిదొద్దీన్, యూనిస్‌అక్బనీ, విజ్జగిరి నారాయణ, మర్సెట్టి గోవర్ధన్, వేణుగోపాల్ యాదవ్, విజ్జగిరి నారాయణ, కస్తాల ప్రేమల, స్వరూప, మమత, కరుణ తదితరులు పాల్గొన్నారు

**రిమ్స్‌లో రక్తదానం..**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో వివిధ సామజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగానే స్థానిక రిమ్స్ దవాఖానలో బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురు నేతలు, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. బీఆర్ఎస్ మహిళా కార్యకర్త కరుణ రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బుట్టి శివకుమార్, నాయకులు ప్రశాంత్ వాగ్మారే, పార్టీ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, సాజిదొద్దీన్, పవన్ నాయక్, సలీంపాషా, మమత, కస్తాల ప్రేమల, కరుణ, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నదానం..**

కేటీఆర్ జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రిమ్స్ దవాఖానలో అన్నదానం చేశారు. ముందుగా సత్యసాయి నిత్యాన్నదాన ట్రస్ట్‌లో సత్యసాయి బాబా చిత్రపటం వద్ద పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు తినిపించారు. అనంతరం రోగుల సహాయకులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని పవన్‌రావు, నాయకులు తదితరులు ఉన్నారు.


ఎదులాపురం : కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కనాటి నీరుపోస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

### కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జాన్సన్ నాయక్


కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్/ఉట్నూర్, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావును ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ బుధవారం హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**బోథ్, జూలై 24 :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బోథ్ తాజామాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కలిసి మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రైతు సంఘం మండలాధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వినయ్, జక్కబాపు రెడ్డి, పిప్పల్దారి గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉట్నూర్ రూరల్, జూలై 23:** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు బాబా శ్యాం బుధవారం పులిమడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్, బాలాజీ గైక్వాడ్ తదితరులు ఉన్నారు.

**నార్నూర్ మండలంలో..**

నార్నూర్, జూలై 24: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్టీ శ్రేణులు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్ రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాశీం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, మాజీ సర్పంచులు కనక సేవంతప్రభాకర్,రాథోడ్ విష్ణు, మడావి ముక్తారూప్‌దేవ్, నాయకులు అల్లంఖాన్, రాథోడ్ సుభాష్, సుల్తాన్‌ఖాన్, రాథోడ్ శివాజీ, మసూద్ తదితరులున్నారు.

**తలమడుగు, జూలై 24 :** కేటీఆర్ జన్మదిన వేడుకలను సాయిలింగి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొచ్చన్న, యువజన నాయకులు తోట ప్రమోద్, మాడూరి రమాకాంత్, తోట శ్రీనివాస్, చందు, రాం కిషన్ పాల్గొన్నారు.

**ఉట్నూర్ రూరల్, జూలై 24:** తెలంగాణ అభివృద్ధికి కేటీఆర్ కృషి చేశారని జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. బుధవారం మండలంలోని అంబేద్కర్ చౌక్‌లో కేటీఆర్ జన్మదినం సందర్భంగా


కేటీఆర్ చిత్రం గీసి.. శుభాకాంక్షలు తెలిపి..

తాంసి, జూలై 24 : కేటీఆర్ చిత్రాన్ని గీసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన కళాకారుడు గట్టు రాజు తన అభిమానాన్ని చాటుకున్నాడు. దీంతో కళాకారుడు రాజును పలువురు నాయకు లు, గ్రామస్తులు అభినందించారు.

పట్టణ అధ్యక్షులు రాజగంగన్న, గౌరికర్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ, నాయకులు శ్రావణ్, పెద్ది నర్సయ్య, మహేందర్, గోపాల్, దివాకర్, నరేశ్, మల్లేశ్, రాజన్న, ప్రసాద్, అజయ్, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**కడెం, జూలై 24:** కడెంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసిన అనంతరం కడెం ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, మాజీ జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు రఫీక్‌హైమద్, నాయకులు బోయిని మంగ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముబారక్, నాయకులు రాము గౌడ్, కానూరి సతీశ్, రంజిత్, గౌసొద్దీన్, కౌసర్, అబ్దుల్లా, కోల గంగన్న, స్థానిక నాయకులు, తదితరులున్నారు.

**దస్తురాబాద్, జూలై 24:** దస్తురాబాద్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముడికె ఐలయ్య యాదవ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి సుధాకర్, నాయకులు సురేశ్‌నాయక్, చందునాయక్, తదితరులున్నారు.

**ఖానాపూర్ రూరల్, జూలై 24 :** ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లతో పాటు పండ్లను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిల, నాయకులు బూసి నరేందర్, చెప్యాల వెంకట్రాజం, బొమ్మెన రాకేశ్, అశోక్, రాజేందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**పెంబి, జూలై 24:** పెంబి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు గాండ్ల శంకర్, సుధాకర్, మహేందర్, రాజేందర్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

**భైంసా, జూలై 24:** కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ఆర్ గార్డెన్‌లో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు డా. కిరణ్ కొమ్రేవార్, నాయకులు దేవిదాస్, శ్యామ్, ఎన్నిల అనిల్, చరణ్, దశరథ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**కుంటాల, జూలై, 24 :** మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు, అభిమానులకు పంచారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, మాజీ సర్పంచ్ దాసరి కిషన్, సన్వి రమాకాంత్, అద్మల్ రవి, శ్రీనివాస్, పవార్ రాజు, తదితరులు ఉన్నారు.

**కుభీర్, జూలై 24 :** బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో కుభీర్‌లో కేక్ కట్ చేశారు. అనంతరం భైంసాలో జరిగిన వేడుకల్లో పాల్గొనేందుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమాల్లో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెంచు రమేశ్, కందుర్ దత్తాద్రి, ఏశాల విఠల్, రమేశ్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి గడ్డం సంజీవ్, బాబు, దొంతుల గంగాధర్, వడ్నం రవి, కే.లక్ష్మణ్, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.


గుడిహత్నూర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


ఉట్నూర్‌రూరల్ : మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు బాబా శ్యాం

**ఉట్నూర్, జూలై24 :** ఉట్నూర్ డివిజన్ కేంద్రం అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పట్టణంలోని స్థానిక కుమ్రం భీం, వికాసం పాఠశాలలో ప్రత్యేక అవసరాల పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

**ఇంద్రవెల్లి, జూలై 24 :** మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్ మారుతి పటేల్ డోంగ్రే నివాసంలో కేక్ కట్ చేసి గణేశ్ డోంగ్రేకు మొక్కను అందించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అబ్దుల్ అహ్మద్, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ షేక్ సుఫియాన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలానీబేగ్, మాజీ ఎంపీటీసీ మడావి భీంరావ్, ఇంద్రవెల్లి మాజీ ఉప సర్పంచ్ గణేశ్ టేహెరే, మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు సుమేద్, తదితరులున్నారు.

**గుడిహత్నూర్, జూలై 24:** మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జీ తిరుమల్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మొక్కలు నాటారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండె, నాయకులు జాదవ్ రమేశ్, ఎస్కే జమీర్, జాదవ్ భీంరావ్, కేంద్రె మాధవ్, తెలంగే మాధవ్, పాటిల్ రాందాస్, ఖలీల్, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ససానే సిద్ధార్థ్, సుశీల్, నక్క భూమన్న, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

**బోథ్, జూలై 24 :** బోథ్ మండలకేంద్రంలో కేక్ కట్ మాజీ ఉప సర్పంచ్ భీంరావ్, ఇఫ్తేకర్, సంతోష్, స్వామి, గంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇచ్చోడ, జూలై 24 :** ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముక్రా (గ్రామంలో మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి మనవడు ఆర్యన్ చేత కేక్ కట్ చేయించారు. బీఆర్ఎస్ నాయకులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు గాడ్గె సుభాష్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పాండురంగ్, మాజీ ఎంపీటీసీ రమేశ్, మహేందర్, సాజిద్ పాల్గొన్నారు.

**బజార్‌హత్నూర్, జూలై 24 :** బజార్‌హత్నూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మాజీ ఉపసర్పంచ్ చట్ల విలాస్ యువజన సంఘాల సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు శేఖర్, నాయకులు మల్లేశ్, శ్రీనివాస్, పవన్, సాయి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**తాంసి, జూలై 24 :** తాంసిలో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు వినోద్ రెడ్డి, మహేందర్, గంద్రత్ అశోక్, వెంకట రమణ, కేమ సాయినాథ్, అండె ఆనంద్, అశోక్, రఘు, ఉత్తం, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బోథ్, జూలై 24 :** బోథ్ ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్క రాజు విద్యార్థులు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యువ నాయకులు రఫీ, కన్నుట్ట నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మాజీ వైస్ ఎంపీపీ సలీమ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దావుల రమేశ్, కామెర రాజు, మాజీ ఉప సర్పంచ్ కోల సత్తన్న, కొమ్ము విజయ్, దూట మహేందర్, సాజీద్ సిద్దికి, శ్రీకాంత్, అర్షద్, అజ్జు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లాలో..

**నిర్మల్ అర్బన్ / నిర్మల్ చైన్‌గేట్, జూలై, 24 :** నిర్మల్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ గౌరవ సభ్యులు మహ్మద్ నజీరొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి సుశీల్‌కుమార్ రావు, జాగృతి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణచారి, సీనియర్ నాయకులు సయ్యద్ ఖాజా, రిజ్వాన్‌ఖాన్, మతిన్, అక్రం అలీ, మహ్మద్ మసూద్‌ఖాన్, అనిల్‌కుమార్, శ్రీనివాస్, నయీమొద్దీన్, మహ్మద్ హబీబ్, శేఖ్ మునీర్, మహ్మద్ అజీజ్, ఆకాశ్, రోహిత్, విశాల్ తదితరులు ఉన్నారు.

**ఖానాపూర్, జూలై 24:** ఖానాపూర్ తెలంగాణ చౌరస్తాలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కేటీఆర్ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల,

# కాంగ్రెస్ నాయకుడిపై ఎస్పీకి జర్నలిస్టుల ఫిర్యాదు

ఎదులాపురం,జూలై 24: ఓ టీవీ చానల్ స్టాఫ్ రిపోర్టర్‌ని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి చంపుతానంటూ బెదిరిస్తున్నాడని జిల్లా ఎస్పీ గౌష్ ఆలంకు బుధవారం జర్నలిస్టు జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. టీవీ చానల్ స్టాఫ్ రిపోర్టర్‌పై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనుచరులను సదరు జర్నలిస్టు ఇంటి ఆచూకీని తెలుసుకునేందుకు పంపినట్లు తెలియడంతో జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. జర్నలిస్టులు రాసిన వార్తల్లో అవాస్తవముంటే న్యాయపరంగా లీగల్ నోటీసులు పంపాలి, పరువు నష్టం దావా వేయాలని, లేదంటే మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఖండించాలి కానీ ఇలా వార్తలు రాసే జర్నలిస్టులను బెదిరించడం, భౌతిక దాడులకు ప్రయత్నించడం ఏ మేరకు సమంజసమని ఎస్పీకి వివరించారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి ఘటనపై సరైన విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ జేఏసీ కన్వీనర్ నుకల దేవేందర్, కో కన్వీనర్ బీర్యాక్వార్ వెంకటేశ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్లు, రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, తదితరులు పాల్గొన్నారు


కంది శ్రీనివాస్ రెడ్డిపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టు జేఏసీ నాయకులు

## సామాన్యులకు బడ్జెట్ నిరాశే మిగిల్చింది

ఎదులాపురం,జూలై24: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ సామాన్య ప్రజలు, నిరుద్యోగులు, రైతులకు నిరాశే కలిగించిందని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాయిసీడం గంభీర్, పటేల్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయం

ఉట్నూర్, జూలై 24 : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఆరోపించారు. బుధవారం ఉట్నూర్‌లోని ఆమె నివాసంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఫలితం లేకపోయిందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు సునీల్ జాదవ్, రాపెల్లి లక్ష్మణ్, నర్సయ్య, రామారావు, రాజవ్వ, లాల్‌షావు ఉన్నారు.

## నిధులు అడిగితే అక్రమ అరెస్టులా?

ఎదులాపురం,జూలై24: విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరితే అరెస్టులు చేయడం ఏమిటని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర అశోక్ ప్రశ్నించారు. బుధవారం సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెళ్తున్న విద్యార్థి సంఘాల నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు ఖండిస్తున్నామన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి గుండు సున్నా

లక్ష్మణచాంద, జూలై 24 : కేంద్ర ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎటువంటి మేలు జరగడం లేదని తాజా మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఎలాంటి నిధులు రాబట్టలేకపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసంచేసిందని పేర్కొన్నారు.

## తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసింది

కడెం, జూలై 24: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించడం తీవ్ర అన్యాయమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి, ఇద్దరు కేంద్ర మంత్రులున్నప్పటికీ రాష్ట్రానికి బడ్జెట్ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బరుపటి రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తరి శంకర్, నాయకులు, తదితరులున్నారు.

## లంబాడాలకు మంత్రివర్గంలో చోటు ఇవ్వరా ?

ఉట్నూర్, జూలై 24 : కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం ఒక్క లంబాడా నాయకుడికీ రాష్ట్ర మంత్రి పదవి ఇవ్వరా ? అని ఆ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది లంబాడాలు ఉన్నారన్నారు. అటువంటి కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమివ్వకపోవడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు శేషారావు, నేతావత్ రాందాస్, రామారావు, ఉపేందర్, ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.

## లారీ- వ్యాన్ ఢీ - ఐదుగురికి గాయాలు

గుడిహత్నూర్, జూలై 24 : గుడిహత్నూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి లారీని వెనుక నుంచి ట్రావెల్ వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. తిరుపతి నుంచి స్వగ్రామం మధ్యప్రదేశ్ రాష్ట్రం శివిని గ్రామానికి తిరిగి వెళ్తుండగా గుడిహత్నూర్ సమీపంలో ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి ట్రావెల్ వాహనం ఢీకొన్నది. గాయపడ్డవారిని అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించినట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

సోన్, జూలై 24: సోన్ మండలంలోని సాకెర గ్రామ శివారులోని గాసెట్‌వార్ దత్తాద్రి (53) చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ కే.గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కుభీర్ మండలంలోని పార్డి(బీ) గ్రామానికి చెందిన దత్తాద్రి కొన్నేళ్లుగా కుమారుడు శేఖర్‌తో కలిసి సాకెరలో క్యాంపులో ఉంటున్నాడు. రోడ్డు నిర్మాణ పనులు చేసేవాడు. మంగళవారం అతిగా మద్యం తాగి చెట్టుకు ఉరి వేసుకున్నాడు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పశువుల కొట్టంలోకి దూసుకెళ్లిన బస్సు

భీంపూర్, జూలై 24: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టీ) వద్ద బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పశువుల కొట్టంలోకి దూసుకెళ్లింది. కరంజి(టీ) నుంచి ఆదిలాబాద్‌కు వస్తున్న బస్సు అర్లి(టీ)కి రాగానే రైతు బక్కి సునీల్ పశువుల కొట్టంలోకి దూసుకువచ్చింది. కొట్టంలో ఎద్దుకు తీవ్రగాయాలయ్యాయి. బస్సులో ఉన్న 20 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. స్థానిక రైతులు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం జేశారు. ఎద్దు విలువ దాదాపు రూ.50 వేలు ఉంటుందని , కొట్టం కూలడంతో రూ. లక్ష నష్టం వచ్చిందని రైతు చెప్పాడు. పోలీసులు, ఆర్టీసీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. రాడ్ విరిగి బ్రేక్ ఫెయిలై ఈ ప్రమాదం జరిగినట్లు డ్రైవర్, కండక్టర్ చెబుతున్నారు.

## పేకాడిన ఆరుగురిపై కేసు

కుభీర్, జూలై 24 : మండలంలోని పల్సిలో ఊరు బయట గల పేకాట స్థావరంపై దాడి చేసి అదే గ్రామానికి చెందిన పేకాడుతున్న ఆరుగురిని పట్టుకున్నట్లు కుభీర్ ఎస్ఐ రవీందర్ తెలిపారు. వారి నుంచి రూ.23,350 జప్తు చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తప్పిపోయిన బాలుడి అప్పగింత

ముథోల్, జూలై, 24 : భైంసా పట్టణానికి చెందిన ఓ బాలుడు తప్పిపోయి బుధవారం ముథోల్ మండలంలోని చించాల గ్రామానికి రావడంతో స్థానికులు దుడ్డు ప్రసాద్, హాజేకర్ దత్తు బాలుడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భైంసాటౌన్ ఏఎస్ఐ సుదర్శన్‌కు బాలుడి వివరాలు తెలియజేసి తల్లిదండ్రులకు అప్పగించారు. వారికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## వృద్ధురాలిని ఇంటికి చేర్చిన పోలీసులు

నిర్మల్ అర్బన్, జూలై 24 : నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన వృద్ధురాలు రాత్రి వేళ ఇంటి నుంచి వెళ్లి తప్పిపోయింది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ సిబ్బందికి వృద్ధురాలి వివరాలను తెలిపి ఆచూకీ కనుక్కోవాలని కుటుంబ సభ్యులు కోరారు. ఈ క్రమంలో గొల్లపేట్ కాలనీలో ఓ వృద్ధురాలు ఉన్న విషయాన్ని కాలనీ వాసులు డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించారు. పెట్రోలింగ్ సిబ్బంది తప్పిపోయిన వృద్ధురాలు శాంతినగర్‌లో ఉంటున్నట్లు తెలుసుకొని పోలీస్ వాహనంలో తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా పెట్రోకార్ సిబ్బంది రాథోడ్ అనిల్, అజర్ ఖాన్, మహేందర్ ముత్యంకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.